క్లుప్తంగా

సీలింగ్ ఫ్యాన్లు వితరణ

పాల్వంచ: పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు వితరణ చేశారు. మంగళవారం క్లబ్ సెక్రటరీ మాడిశెట్టి రాజమనోహర్ – శ్రీదేవిల వివాహ దినోత్సవం సందర్భంగా నాలుగు ఫ్యాన్లను హెచ్ఎం భద్రుకి అందించారు. పోట్రు సతీష్, ఆరుద్ర సత్యనారాయణ, పాకాలపాటి రోశయ్య చౌదరి, బ్రహ్మచారి పాల్గొన్నారు. అదే విధంగా కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ కుర్చీలు అందించారు. గూడెపు శ్రీనివాస్, బి.దుర్గా భవానీ పాల్గొన్నారు.

గిరిజనులకే అవకాశం కల్పించండి..

పాల్వంచ: కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాల్వంచ గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోతు భద్రు నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. జిల్లాలో నామినేటెడ్ పోస్టుల్లో గిరిజనులకు చెందేలా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక




పుల్లారావు, రమేష్

పాల్వంచ: స్థానిక కేటీపీఎస్ బీసీ అసోసియేషన్ హాల్‌లో మంగళవారం పాల్వంచ పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పెర్ల పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా కొత్తగట్టు రమేష్, ఉపాధ్యక్షుడిగా సోములపెల్లి బాలకృష్ణ, పెడెకంటి హరికృష్ణ, నేలపట్ల శ్రీనివాస్, అవదూర్తి ప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా కొమరవెల్లి రవీందర్, కోశాధికారిగా చందర్లపాటి మోహన్, సహాయ కార్యదర్శిగా సమ్మెట రాజు, చంద్రగిరి మణితేజ, సోములపెల్లి శ్రీనివాస్, కొలిపాక భాస్కర్, సింగారపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా ఉబ్బనపెల్లి సాయికిరణ్, రాచకొండ అశోక్, గజ్జెల నాగేంద్రబాబు, ఉప్పెర్ల రాంప్రసాద్, కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీ పరిశీలన

టేకులపల్లి: ప్రెగళ్లపాడు పంచాయతీ పడమటిగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం సందర్శించారు. ఈ కేంద్రంలో పది మంది చిన్నారులు, నలుగురు బాలింతలు ఉన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో అంగన్‌వాడీ కేంద్రం లోతట్టుకు వెళ్లిపోయింది. దీంతో కిందకు దిగి అంగన్‌వాడీకి వెళ్లాలంటే చిన్నారులు, బాలింతలు అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యేకు అంగన్‌వాడీ టీచర్లు లీలాబాయి, శ్రావణి సమస్యను తెలియజేశారు. పరిశీలించిన ఎమ్మెల్యే... మెట్లు నిర్మించాలని అక్కడే ఉన్న పంచాయతీ రాజ్ ఏఈ నవీన్‌ను ఆదేశించారు.

చెరువులు, కుంటలను కాపాడాలి

జూలూరుపాడు: మండలంలోని చెరువులు, కుంటలను కాపాడాలని కోరుతూ ఈనెల 5 నుంచి స్థానిక తహసీల్ ఎదుట నిరసన దీక్ష చేపట్టనున్నట్లు భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్, బీఎస్పీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు, మాలమహానాడు మండల అధ్యక్షుడు బి.వీరస్వామి తెలిపారు. మంగళవారం జూలూరుపాడులో వారు మాట్లాడుతూ... ఈ నిరసన దీక్షకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

ప్రజలను చైతన్య పర్చాలి

టేకులపల్లి: ఎయిడ్స్ వ్యాధి బయటపడి 40 సంవత్సరాలు దాటినా ప్రపంచాన్ని ఇంకా వణికిస్తూనే ఉందని, ఇప్పటికీ చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రజలను చైతన్య పర్చాలని మండల వైద్యాధికారి కందుల దినేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం హెచ్ఐవీ ఎయిడ్స్ సుఖవ్యాధులు, రక్తదానం ఆవశ్యకతపై ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం సులానగర్ పీహెచ్‌సీలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది

ఇల్లెందు: తెలంగాణ సాధన పోరులో బలైన శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిదని బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగల రాజేందర్ అన్నారు. కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సభను మంగళవారం నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్.రంగనాథ్, ఎర్రబెల్లి కిష్టయ్య, అజ్మీరా భావ్‌సింగ్ నాయక్, పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, జబ్బార్ పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: తెలంగాణ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతిని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. కాసర్ల రామారావు, కాపర్తి వెంకటాచారి, మోత్కూరి రవి, నాంపెల్లి వేణు, సత్యనారాయణ, కె.రవి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం..

- ఏడాదిలోనే స్వరాష్ట్రంలో పట్టాలెక్కిన ప్రగతి
- కొత్తగూడెం, ఇల్లెందు మున్సిపాలిటీల్లో ప్రజాపాలన విజయోత్సవం
- పాల్గొన్న అధికారులు, కౌన్సిలర్లు



ఇల్లెందు: ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

ఇల్లెందు: ఆరు గ్యారంటీల అమలుకు ఢోకా లేదు.. ఏడాదిగా స్వరాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని జగదాంబా సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఇల్లెందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడాది ప్రజాపాలన విజయోత్సవ సంబురాల ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ శానిటేషన్ వర్కర్లకు ఈపీ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం కార్మికులకు వైద్యశిబిరం ప్రారంభించారు. మెప్మా ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి తెలంగాణ వంటల ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఏడాది పాలన విజయవంతం అయిందన్నారు. ఒక్కో పథకం అమలు చేస్తూ త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా ప్రారంభం కాబోతోందన్నారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ప్రజాపాలనలో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ప్రజలందరి మీద ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి స్వచ్ఛ పట్టణంగా మార్చాలని కోరారు. త్వరలో కార్మికులకు ఏరియర్స్ చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలీ, డీఈ మురళీ, విజయోత్సవాల కాంగ్రెస్ టీపీసీసీ ఇన్‌చార్జ్ బి.సౌజన్య, మాజీ మున్సిపల్ చైర్మన్ యదళ్లపల్లి అనసూర్య, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దానియేల్, పులి సైదులు, కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, వారా రవి, కటకం పద్మావతి, సయ్యద్ ఆజమ్, గిన్నారపు రజిత, అంకెపాక నవీన్, నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీను, బోళ్ల సూర్యం, గోచికొండ శ్రీదేవి, గాలిపల్లి స్వరూప, మున్సిపల్ ఏఓ శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అధికారులు, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగూడెం మున్సిపాలిటీలో...

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు, అర్బన్ డే ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఉదయం 2 కే రన్ నిర్వహించారు. 2 కే రన్‌లో అడిషనల్ కలెక్టర్ విద్యాచందన పాల్గొని, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్యశిబిరం నిర్వహించారు. చలికాలం దృష్ట్యా వారికి స్వెట్టర్లు పంపిణీ చేశారు. అనంతరం కార్మికులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు కలిసి భోజనాలు చేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, కౌన్సిలర్లు, కమిషనర్ శేషాంజన్‌స్వామి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాల్వంచరూరల్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధి సంగం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సం జరుపుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడారు. రైతుల పండించిన సన్నరకాల ధాన్యానికి రూ.500 బోనస్, ఒకేసారి రూ.రెండు లక్షల రుణమాఫీ, రైతుబీమా వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, సీహెచ్ పాపారావు, కె.వెంకన్న, పుల్లయ్య, గంధం నర్సింహారావు, గంగుల వెంకటేశ్వర్‌రెడ్డి, పర్వా సురేందర్ రెడ్డి, పి.రోశయ్య, అప్పోజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి..

పాల్వంచ: మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కమిషనర్ కె.సుజాత అన్నారు. ప్రజాపాలన సంవత్సరం అయిన సందర్భంగా మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించారు. కార్మికులకు సన్మానం చేసి, బహుమతులు అందించారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న పనులను సిబ్బంది చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు సాధ్యమైనంత సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈ స్వరూపరాణి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌రావు, మెప్మా సిబ్బంది ఉపేందర్, సింగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెంఅర్బన్: 2 కే రన్‌ను ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ విద్యాచందన



పాల్వంచ: పట్టణంలో స్వచ్ఛ ర్యాలీలో పాల్గొన్న కమిషనర్ సుజాత



పాల్వంచరూరల్: సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

7 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

టేకులపల్లి: గ్రామ స్థాయి నుంచి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈనెల 7 నుంచి సీఎం కప్ 2024 క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గడదాసు రవీంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7,8వ తేదీలలో గ్రామ స్థాయిలో, 10, 11, 12 తేదీలలో మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాలు ఉంటాయని తెలిపారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రభుత్వంపై చార్జిషీట్ విడుదల

చుంచుపల్లి: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించిందని చెబుతూ రూపొందించిన చార్జీషీట్‌ను జిల్లా బీజేపీ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు కే.వీ.రంగాకిరణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయాన ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేర్చిందని సంబరాలు నిర్వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కుంజా ధర్మ, కొదమసింహం పాండురంగాచార్యులు, ముస్కు శ్రీనివాసరెడ్డి, పానిశెట్టి వెంకటేశ్వర్లు, బైరి నిర్మల, గొట్టిపాళ్ల శ్రీనివాసరావు, గొడుగు శ్రీధర్, మాలోత్ గాంధీ నాయక్, బండారి చంద్రశేఖర్, భూక్యా వెంకట్, మాలోత్ ప్రశాంత్ పాల్గొన్నారు.

ఇంజనీర్‌కు సన్మానం

పాల్వంచరూరల్: ఉల్వనూరు గ్రామానికి చెందిన బర్ల లక్ష్మణ్‌రావు, సరోజ దంపతుల కుమార్తె బర్ల వసుంధర ఇటీవల ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించిన ఏఈఈ పరీక్షలో ఉత్తమ ర్యాంక్‌ను సాధించింది. ఈ మేరక ఫలితాల్లో మిషన్ భగీరథ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగం పొందింది. ప్రస్తుతం భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న వసుంధరను స్థానిక గ్రామస్తులు మంగళవారం శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రజా సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వసుంధర తల్లిదండ్రులు, రవి, రమేష్, వెంకట్రావ్, రోజా, సుమలత తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యమించాలి



మాట్లాడుతున్న సతీష్

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పీఎస్‌డబ్ల్యూ టీయూసీఐ రీజియన్ అధ్యక్షుడు పెద్దబోయిన సతీష్ అన్నారు. రైటర్‌బస్తీలో మంగళవారం జరిగిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిత్యవసరాల ధరలు పెంచుతున్నాయని, కార్మికుల వేతనాలు మాత్రం పెంచడం లేదని విమర్శించారు. వందేళ్ల చరిత్ర కలిగిన సింగరేణిలో సుమారు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు దశాబ్ద కాలం నుంచి వివిధ రూపాలలో పనిచేస్తున్నారని కానీ వేతనాలు పెంచకుండా యాజమాన్యం శ్రమదోపిడీ చేస్తోందని ఆరోపించారు. పర్మనెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష తగదన్నారు. మరో పక్క కాంట్రాక్టు కార్మికుల ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలు కూడా చిన్నచూపు చూస్తున్నాయని ధ్వజమెత్తారు. వేతనాలు పెంచడానికి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. వై.గోపాలరావు, నాయకులు కృష్ణ, కరుణ, నరసింహా, సంధ్య, సుల్తాన్ బి.జవహర్ లాల్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

‘భగీరథ’ పనితీరు తనిఖీ

ఇల్లెందురూరల్: బాలాజీనగర్ గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ పథకం పనితీరును క్వాలిటీ కంట్రోల్ డీఈ అర్జున్‌రావు, గ్రిడ్ డీఈ బాలాజీ మంగళవారం తనిఖీ చేశారు. పలు గృహాలను సందర్శించి నీటి సరఫరా తీరుపై ఆరా తీశారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎంపీఓ చిరంజీవి, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్‌కు అవార్డులు



అవార్డులు అందుకుంటున్న క్లబ్ సభ్యులు

ఇల్లెందు: ఇల్లెందు వాసవీ క్లబ్‌కు ఇంటర్నేషనల్ డిస్కాన్ అవార్డులు లభించాయి. మంగళవారం ఖమ్మంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో సూపర్ క్లబ్, బెస్ట్ సెక్రెటరీ, బెస్ట్ ఫొటో ఆల్బమ్ కేటగిరిలలో ప్రత్యేక అవార్డులు లభించాయి. ఇల్లెందు వాసవీ క్లబ్ వారు 2024లో చేసిన సేవలకు గానూ ఈ అవార్డులు లభించాయని చిదిరాల లింగయ్య, వ్యామసాని జనార్దన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి సుబ్బారావు, రాచర్ల వెంకటేశ్వర్లు, జొన్నల ఉపేంద్రనాథ్, వెంకట రోశయ్య, శంకర్, జయశంకర్, సురేష్, రమేష్, హరీష్, పుల్లూరి సతీష్‌కుమార్, ఎలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్ తదితరులు అవార్డులు స్వీకరించారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి..



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ సుకృత

జూలూరుపాడు: రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా భూములు సాగు చేసుకుంటున్న గిరిజనేతర రైతులకు పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణిలో అనుభవదారుడి కాలం తీసివేయడంతో రైతులకు నష్టం జరిగిందని, రైతు బంధు వర్తించకుండా పోయిందన్నారు. జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా సెకండ్ ఏఎన్ఎంలు తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గార్లపాటి వెంకటి, గడిదేశి కనకరత్నం, బోడా అభిమిత్ర, దానయ్య, భద్రు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ల పర్యటన సందర్భంగా మంగళవారం మాచినేనిపేటతండా వచ్చిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు కొత్తగూడెం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుకృత, డీపీహెచ్ఎన్ జి.లక్ష్మి, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ బి.వెంకటేశ్వర్లు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలూరుపాడు: మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. వెంగన్నపాలెం, సాయిరాంతండా, పడమటనర్సాపురం, కాకర్ల, కొమ్ముగూడెం, కరివారిగూడెం, భేతాళపాడు, గుండ్లరేవు, పాపకొల్లు, గుండెపుడి గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.63 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయగా, కొమ్ముగూడెం, కరివారిగూడెం గ్రామాల మధ్య ఎంఆర్ఆర్ నిధులు రూ.33 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి, అల్లాడి నరసింహారావు, మాలోత్ మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదన్‌రావు, లేళ్ల గోపాల్‌రెడ్డి, దుద్దుకూరి నరసింహారావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, రోకటి సురేష్, పొన్నెకంటి సతీష్ కుమార్, దుద్దుకూరి సుమంత్, ధరావత్ రాంబాబు, తహసీల్దార్ స్వాతి బిందు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, డీఈ సత్యనారాయణ, విద్యుత్‌శాఖ ఏఈ సతీష్, ఏఓ దీపక్ ఆనంద్, ఎంఈఓ బి.జుంకీలాల్ తదితరులు పాల్గొన్నారు.

‘గుర్తింపు సంఘం విఫలం’



మాట్లాడుతున్న రజాక్

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ విఫలమైందని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ విమర్శించారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మంగళవారం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచన మేరకు సెంట్రల్ కమిటీ సభ్యులు, బ్రాంచి కమిటీ సభ్యులు, పిట్ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో కార్మికుల సమస్యలను గుర్తింపు సంఘం సాధించలేక పోయిందని విమర్శించారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ సెక్రటరీ జనక్‌ప్రసాద్ ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్మిక సమస్యల పరిష్కారం విషయంలో ఐఎన్‌టీయూసీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఏరియాల నాయకత్వం కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం పట్ల చొరవ చూపడం అభినందనీయమన్నారు. రాజేశ్వరరావు, జె.రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, ఎస్‌కే గౌస్, భీముడు, సైమన్ పాల్గొన్నారు.

దివ్యాంగులు లక్ష్యాలు సాధించాలి



పాల్వంచ: కేక్ కట్ చేస్తున్న కమిషనర్ సుజాత




కొత్తగూడెంఅర్బన్: ఆట వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం, ఇల్లెందు: క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న జీఎం

పాల్వంచ/పాల్వంచరూరల్: దివ్యాంగ పిల్లలు సాధారణ పిల్లలతో పాటు సమానంగా రాణించాలని మండల విద్యాశాఖాధికారి శ్రీరామ్మూర్తి అన్నారు. మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలు, క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం అనేక ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ఉచిత విద్య, వైద్యం, పెన్షన్, పనిముట్లు, ఉపకరణాలను ఉచితంగా అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని, నచ్చిన రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్లు కనకదుర్గ, అనిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారు.

పాల్వంచ: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, విశ్వశాంతి వికలాంగుల పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో కమిషనర్ కె.సుజాత పాల్గొని కేక్ కట్ చేశారు.

కొత్తగూడెంఅర్బన్: మానసిక వికలాంగులకు మనోధైర్యం కల్పించాలని జమాతే ఇస్లామి హింద్ రామవరం, రుద్రంపూర్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీనగర్‌లోని సాయినగర్‌బస్తీలో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించారు. వారికి ఆటవస్తువులు, బిస్కెట్లు అందజేశారు. మాట్లాడుతూ... మన చుట్టూ ఉన్న మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు అబ్దుల్ రహీం, జావిద్, రియాజ్, గౌతమి, సల్మా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇల్లెందు: అంగవైకల్యంతో బాధపడే వారికి బాసటగా నిలిచి వారికి మనోధైర్యం కల్పించాలని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఇల్లెందు జేకే సింగరేణి స్కూల్ బ్లాక్ డైమండ్‌లో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సింగరేణి స్కూల్ హెచ్ఎం, ప్రవీణ్, రాజేందర్, సేవా సభ్యులు పాల్గొన్నారు.

టేకులపల్లి: దివ్యాంగ పిల్లలను వేరుగా చూడకుండా, వారిని కించపరిచేలా మాట్లాడకుండా మిగిలిన వారితో సమానంగా చూడాలని, ప్రోత్సాహకంగా మాట్లాడాలని టేకులపల్లి మండల విద్యాశాఖాధికారి అజ్మీర జగన్ నాయక్ అన్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ...

ప్రతివ్యక్తి లక్ష్యసాధనకు చదువు తోడ్పడుతుందని, సాధారణ పిల్లలతో పాటు ప్రత్యేక అవసరాలు గలిగిన పిల్లలు కూడా సమ్మిళిత విద్య ద్వారా చదువులో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఈఆర్‌పీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎస్ హెచ్ఎం ఎం.శ్రీనివాస్, ఎస్ఈఆర్‌పీలు నీరజా షారోనీ, రవీందర్, హెచ్ఎంలు వెంకటయ్య, లక్ష్మణ్, భాస్కర్, ఇస్తేర్ రాణి, పద్మ, ఎస్‌జీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ జిల్లా కోఆర్డినేటర్లు జ్యోతిరాణి, నసీం పాషా తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

టేకులపల్లి: టేకులపల్లిలోని కేజీబీవీ జూనియర్ కాలేజీలో గెస్ట్ ఫ్యాకల్టీ పద్ధతిలో బోటనీ సబ్జెక్ట్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ భూక్యా సంతు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికులు అయి ఉండి, పీజీ, బీఈడీ పూర్తి చేసిన అన్నికులాల మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. 5వ తేదీలోపు దరఖాస్తులను కేజీబీవీ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

వైరా ఎమ్మెల్యే పరామర్శ

సుజాతనగర్: నాయకులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బాలు భద్రరావు కుటుంబ సభ్యులను వైరా ఎమ్మెల్యే బానోత్ రాందాస్ నాయక్ మంగళవారం పరామర్శించారు. భద్రరావు ఇటీవల మృతి చెందారు. నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, ఏనుగుల అర్జునరావు, అంతోటి పాల్, మండె వీరహనుమంతరావు, బోడా గణేష్ పాల్గొన్నారు.

8న యూటీఎఫ్ మహాసభలు

ఇల్లెందు: ఈనెల 8న జరగనున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు భూక్యా కిషోర్ సింగ్ కోరారు. మంగళవారం ఇల్లెందులో టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభ జరిగింది. మాట్లాడుతూ.. మండలంలో టీఎస్ యూటీఎఫ్‌ను బలమైన శక్తిగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పేర్కొన్నారు. భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా టి.శేషగిరిరావు, కృష్ణవేణి, కోశాధికారిగా అన్నపూర్ణ, క్రీడా కన్వీనర్‌గా డాక్టర్ కె.రఘులను ఎన్నుకున్నారు.

సివిల్ సమస్యలపై వినతి

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం సివిల్ ఏజీఎం రామకృష్ణకు ఉద్యోగులు, సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

ఆశా వర్కర్ల ధర్నా

ఇల్లెందురూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు మంగళవారం కొమరారం, రొంపేడు పీహెచ్‌సీల ఎదుట ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్యాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే ఇన్సెంటివ్ వెంటనే చెల్లించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు రూ.18వేల వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జనవరి 15 వరకు దశల వారీ ఆందోళనలు చేస్తామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే విధులు బహిష్కరిస్తామని స్పష్టం చేశారు.

పెంచిన వేతనం చెల్లించాలి

కొత్తగూడెంఅర్బన్: కిన్నెరసాని వాటర్ సప్లైలో పనిచేస్తున్న వాల్ ఆపరేటర్లకు పెంచిన వేతనం రూ.19,500 అమలు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు, కౌన్సిలర్ కంచర్ల జమలయ్య ఆధ్వర్యంలో మంగళవారం కమిషనర్ శేషాంజన్‌స్వామికి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐ పూర్తి చేసిన వాల్ ఆపరేటర్లకు వేతనం పెంచి ఇవ్వాలని నిర్ణయించదని, కానీ అమలు కాలేదన్నారు. పాల్వంచ మున్సిపాలిటీలో ఇచ్చే విధంగా కొత్తగూడెం మున్సిపాలిటీలో కూడా కిన్నెరసాని వాటర్ సప్లైలో పనిచేసే కార్మికులకు రూ.19,500 తక్షణమే ఇవ్వాలని కమిషనర్‌ను కోరారు. ఎర్రబెల్లి శంకర్, ఎండి రఫీ, చాట్ల సాయిలు, శివకుమార్ పాల్గొన్నారు.